

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 08 డిసెంబర్ 2025 పేజీలు : 04




## బాట సుంకులమ్మతల్లిని దర్శించుకున్న రాష్ట్ర సిఎస్

**గుత్తి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

గుత్తి పట్టణ శివారు ప్రాంతంలోని బాచుపల్లి బాట సుంకులమ్మ దేవస్థానంలో అమ్మవారిని ఆదివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ దర్శించుకున్నారు. ఆయనకు కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు. దేవస్థానం అర్చకులు ఆయనకు సాంప్రదాయబద్ధంగా, లాంఛనాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు గావించారు. అనంతరం ఆయనను దేవస్థానం అర్చకులు అమ్మవారి పట్టు వస్త్రాలను, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

← అమ్మవారిని దర్శించుకుంటున్న రాష్ట్ర సిఎస్

## నీటి తొట్టెలో పడి
# అన్నదమ్ములు మృతి





మృతి చెందిన అన్నదమ్ములు

**బ్రహ్మసముద్రం డిసెంబర్ 7 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండలం పాల వెంకటాపురంలో హృదయ విదారక ఘటబ్రహ్మసముద్రం మండలం పాల వెంకటాపురం గ్రామంలో ఆదివారం ఉదయం మామిడి తోటలో జరిగిన విషాదం అక్కడి గ్రామస్తులను, కూలీలను తీవ్ర విషాదంలో ముంచేసింది. కూలీ పనికి వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు పొరపాటున నీటి సంపులో పడి మృతి చెందడం విషాదాన్ని నింపింది. కళ్యాణదుర్గానికి చెందిన తలారి వెంకటేష్ కుటుంబం జీవనం సాగించేది కూలీ పనులపైనే. పాలవెంకటాపురం గ్రామంలో రైతు అమర శేషు అనే రైతు మామిడి తోటను కౌలుకు తీసుకున్నారు. ఆదివారం ఉదయం తోటలో మందు పిచికారి పనికి వెళ్లిన తలారి వెంకటేష్ కుమారులు తలారి నాగేంద్ర (35), తలారి చరణ్ (26) రోజువారీ కూలీకి వెళ్ళి ఇంటి భారాన్ని పంచుకునే యువకులు. పనిలో మధ్యలో దాహం వేసి నీళ్లు తాగే ఉద్దేశంతో తోటలో ఉన్న నీటి సంపు దగ్గరకు మొదట సంపులోకి దిగిన నాగేంద్ర కాలుజారి నీటిలో పడిపోగా, తమ్ముడైన చరణ్ అన్నను కాపాడే ప్రయత్నంలో వెంటనే లోపలికి దిగాడు. కానీ ఇద్దరికీ ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయి ప్రాణాలు కోల్పోయారు. అన్నను వదిలి వెళ్లని తమ్ముడు, తమ్ముడిని రక్షించాలనుకున్న అన్న ఇద్దరూ మృత్యువాత పడ్డారు. కొన్ని నిమిషాలు గడిచినా ఇద్దరూ పనికి రాకపోవడంతో తోటి కూలీలు ఆందోళన చెంది నీటి సంపు వైపు వెళ్లగా, నీటిలో తేలుతున్న ఇద్దరి మృతదేహాలు చూసి విలపించారు. జరిగిన సంఘటనను గ్రామానికి సమాచారం అందించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని మృతదేహాలను బయటకు తీయగా, బ్రహ్మసముద్రం ఎస్సై నరేంద్ర కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పేద కుటుంబానికి చెందిన ఇద్దరు యువకులు ఇలా ప్రాణాలు కోల్పోవడం గ్రామంలోనే కాదు, కళ్యాణదుర్గం ప్రాంతంలో కూడా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఇద్దరు అన్నదమ్ములను కోల్పోయిన కుటుంబం తీరని దుఃఖంలో మునిగిపోయింది. కాగా నాగేంద్ర భార్య ప్రస్తుతం గర్భవతి గా ఉండటంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## జల్లిపల్లి వద్ద పీఏబీఆర్ కుడి కాలువకు




ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం జల్లిపల్లి గ్రామవద్ద పీఏబీఆర్ కుడి కాలువకు గండి పడి నీరు పంట పొలాల్లోకి వెళుతున్న దృశ్యం

- 20 నుంచి 30 మీటర్ల మేర కోతకు గురైన కాలువ
- నీట మునిగిన వరి, వేరుశెనగ, కంది, మిరప పొలాలు
- చేతికొచ్చిన పంట నోటికందకుండా పోగా రూ.కోటి వరకు నష్టం
- కోతకు గురై బంకమన్ను,గుండ్లు పొలాల్లోకి చేరిన వైనం
- పరిహారం అందించి ఆదుకోవాలంటున్న రైతులు

**ఉరవకొండ, డిసెంబరు 7 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంవద్ద పీఏబీఆర్ కుడి కాలువకు 4.20 కిలో మీటరువద్ద భారీ గండి పడింది. ఆదివారం తెల్లవారుజామున దాదాపు 2 గంటల సమయంలో కాలువ 20 మీటర్ల మేర కాలువ తెగిపోవడంతో పక్కనేగల దాదాపు 40 ఎకరాల్లో పంట పొలాల్లోని పంటలు నీటి ఉధృతికి కొట్టుకుపోగా, మరిన్ని పొలాలు నీట మునిగాయి. ఫలితంగా దాదాపు కోటి రూపాయలు మేర రైతులకు ఆస్తినష్టం సంభవించింది. ఇదివరకే ఒకటి రెండు సార్లు గండిపడిన చోటే మరొకమారు గండి పడటం విశేషంగా చెప్పాలి. వివరాల్లోకి వెళితే...

కూడేరు మండలంలోని 42 చెరువులను నింపడానికిగాను పీఏబీఆర్ కుడి కాలువకు దాదాపు వారం రోజుల క్రితం నుండి నీటిని విడుదల చేస్తున్నట్లు సమాచారం. అయితే కాలుకు నీటిని విడుదల చేసే గేటు తప్పుపట్టి పోవడంతో దాని నిర్వహణ కష్టతరంగా మారినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో కాలువకు భారీ గండి పడింది. దీంతో కాలువ దాదాపు 20 మీటర్ల మేర కోతకు గురై నీరు మొత్తం కాలువ పక్కనగల బోర్లు, బావుల కింద సాగులోవున్న వరి, వేరుశెనగ, కంది, కొంత మేర మిరప పంట పొలాలను ముంచెత్తింది. ఇదివరకే 20 ఎకరాల్లో వరి పంట కోతలు జరుగగా ఆ పంట మొత్తం కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. నీటి ఉధృతికి పంట భూములు రెండు, మూడు మీటర్ల మేర కోతకు గురై పొలాల్లోకి బంకమట్టి, రాళ్లు గుండ్లు చేరాయి. అంతే కాకుండా బోర్లు మునిగిపోగా పైపులు కొట్టుకుపోయి బావులు పూడిపోయాయి. చేతికందిన పంట నోటి కందకుండా పోయిందని దీంతో దాదాపు కోటి రూపాయల మేర పంట నష్టం జరిగిందని బాధిత రైతులు నరేష్, రామాంజినేయులు, లాలెప్ప, చిన్న ఎర్రిస్వామి, అనీల్ తదితరులు చెబుతున్నారు. కోతకు గురైన పంట పొలాలను బాగు చేసుకోవడానికి కూడా భారీగా మళ్లీ పెట్టుబడి పెట్టుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పుడు గండిపడిన చోటే గత ఏడాది కాలువకు గండిపడినా అధికారులు సరైన రీతిలో గండి పూడ్చివేత చేపట్టలేదని కేవలం ఇసుక బస్తాలు అడ్డుపెట్టి చేతులు దులుపుకున్నారని చెబుతున్నారు. నాడే శాశ్విత ప్రాతిపదిక కాలువకు గండి పూడ్చి ఉంటే నేడు మరొకమారు గండి పడేది కాదని అంటున్నారు.

**గండిను పరిశీలించిన తహశీల్దార్:**

కాగా గండి పడిన ప్రదేశాన్ని కూడేరు మండల ఇంచార్జ్ తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా సిబ్బందితో కలిసి పరిశీలించారు. గండి పడటంతో పంటలకు జరిగిన నష్టంపై ప్రాథమిక అంచనా వేశారు. గండి పూడ్చివేతపై సంబంధితశాఖ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ ఘటనపై సమగ్ర సమాచారంతో కలెక్టర్‌కు నివేదిక అందిస్తామన్నారు.

**పీఏబీఆర్ కుడి కాలువ గండి పూడ్చేందుకు తక్షణం చర్యలు చేపట్టండి**
**- అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్**

నియోజకవర్గంలోని కూడేరు మండలం జల్లిపల్లి గ్రామ సమీపంలో ఏపీబీఆర్ కుడి కాలువకు 4.20 కిలోమీటరు వద్ద ఆదివారం తెల్లవారుజామున పడిన గండిని పూడ్చివేయడానికి అవసరమైన చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. పీఏబీఆర్ కుడి కాలువకు పడిన గండి విషయం తెలిసిన వెంటనే ఆయన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గండిని పూడ్చడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని, గండి పడిన ప్రాంతంవద్ద శాండ్ బ్యాగులు ఏర్పాటు చేసి నీరు వృథాగా పోకుండా చూడాలని ఆదేశించారు. నీరు వృథా కాకుండా ఉండేందుకు 0.40 కిలో మీటరువద ఎస్కేప్ రెగ్యులేటర్ ద్వారా నీటిని పెన్నా నదిలోకి మళ్లించి ఎంపీఆర్ డ్యాంకు నీరు చేరేలా చర్యలు చేపట్టాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు.








గండిను పరిశీలిస్తున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా





నీట మునిగిన కాలువ పక్కనగల పంట పొలాల దృశ్యాలు

## కంటి వైద్యులు కాదు....కాంపౌండర్ మాత్రమే...!




మందుల చీటీకి అదనంగా డబ్బులు ఇవ్వాలని బోర్డు పెట్టిన వైనం

- నామమాత్రపు కోర్సుతో కంటి వైద్యులుగా చలామణి...!
- అర్హత లేకున్నా మందుల చీటీలు రాస్తున్న నకిలీ వైద్యులు...!
- అనవసర మందులు అంటగట్టి అక్రమార్జన...!

**ధర్మవరం డిసెంబరు5 ప్రభాతవార్త**

కంటి సమస్య ఉందని కంటి పరీక్ష కేంద్రాలకు వెళ్తే కంటి వైద్యం చేయకుండా కల్తీ వైద్యం చేసి తమ ఆగడాలతో అక్రమంగా దోచుకుని ప్రజలను పీల్చుకు తింటున్నారు కంటి వైద్యులు కానీ ఈ కల్తీ వైద్యులు. ఈ శంకర్ దాదా ఎంబిబిఎస్ కల్తీ కంటి వైద్యులు నిర్వహించే కంటి పరీక్ష కేంద్రాలలో కేవలం కంటి పరీక్షలు మాత్రమే నిర్వహించాల్సి ఉండగా డాక్టర్ల అవతారంలో ఈ యాక్టర్లు చేసే విన్యాసాలు అన్ని ఇన్ని కాదు.... నామమాత్రపు కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలు ఇవ్వాల్సింది పోయి స్టెతస్కోపులు మెడలో వేసుకుని ప్రిస్క్రిప్షన్ సైతం రాసి అవసరం లేని మందులు అంటగట్టి అక్రమ సంపాదనే ధ్యేయంగా కంటి సమస్యలతో వచ్చే రోగులకు కళ్ళకు కనిపించని చుక్కలు చూపిస్తున్నారు. డిప్లమోలో కంటి వైద్యానికి సంబంధించిన "డిప్లమా ఆప్తాలమిక్ అసిస్టెంట్ " కోర్సు చేసిన ప్రతి ఒక్కరూ లేదా తమ ఆర్థిక వెసులుబాటుతో డబ్బులు పెట్టి కొనుక్కున్న డిప్లమా ఆప్తాలమిక్ అసిస్టెంట్ సర్టిఫికెట్ తో తమ శంకర్ దాదా ఎంబిబిఎస్ కల్తీ వైద్యాన్ని ప్రారంభించి కంటి పరీక్షల పేరుతో కంటి అద్దాలు, కంటి ఆపరేషన్లు సైతం పట్టణ ప్రజలకు ఇంపోర్టెడ్ పరికరాలు, ఇంపోర్టెడ్ అద్దాలు అంటూ ఖరీదైన కంటి వైద్యం అందించి తాము అనుకున్న ఖరీదును ప్రజల వద్ద నుండి కళ్ళు మూయించి వసూలు చేస్తున్నారు. దాదాపు ధర్మవరం పట్టణంలో ఏ ఒక్క కంటి పరీక్ష కేంద్రానికి ఇప్పటివరకు రిజిస్టర్ కూడా చేసుకున్న దాఖలాలు లేవంటే మన జిల్లా వైద్య శాఖ అధికారులు ఏ విధంగా తమ ఉద్యోగ బాధ్యత నిర్వర్తిస్తున్నారో ఇట్టే అర్థమయిపోతుంది. ధర్మవరం పట్టణంలోని మాజీ మంత్రి శంకర్ నారాయణ ఇంటి సమీపంలో ధర్మవరం ప్రజలకు కంటి వైద్య సేవలు అందిస్తున్న ఓ కంటి వైద్యుడు కానీ కంటి వైద్యుడి అసిస్టెంట్ డాక్టర్ గా యాక్టింగ్ చేస్తూ దాదాపు 20 సంవత్సరాలుగా తన సేవలు ధర్మవరం ప్రజలకు అందిస్తున్నాడు. ఈయన గారు కంటి అద్దాలు మాత్రమే అమ్మాల్సి ఉండగా ఏకంగా కంటి పరీక్షలతో పాటు ప్రిస్క్రిప్షన్ రాసి బిల్లు తడిసి మోపడు చేయడమే కాకుండా ఈయన గారు రాసిన ప్రిస్క్రిప్షన్ తన ఆసుపత్రి నుండి బయటకు ఇవ్వాలంటే అదనంగా వంద రూపాయలు చెల్లించాలని ఏకంగా బోర్డు పెట్టి మరీ జనాల వద్ద ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఈయన గారి కంటి పరీక్ష కేంద్రంలో కంటి పరీక్షలు చేయించుకోవాలంటేకంటి పరీక్షలు చేయించుకోవాలంటే ముందస్తు టోకెన్ అమోంట్ గా 200 నుండి 300 రూపాయలు చెల్లించి కంటి పరీక్షలు చేయించుకున్న తర్వాత ఈయన రాసిన మందుల తాలూకు చీటీ బయటకు ఇవ్వాలంటే మరో వంద రూపాయలు అదనంగా చెల్లించాలని ఆయన ఆసుపత్రిలో ఏకంగా బోర్డు పెట్టడం ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇలా ధర్మవరంలో కంటి వైద్యులు కానీ ఈ కల్తీ డాక్టర్లు జనాల వద్ద నుండి ముక్కు పిండి మరియు డబ్బులు వసూలు చేస్తుంటే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం తమ కంటిచూపు పోయినట్టు కళ్ళకు గంతలు కట్టుకొని ఇక్కడ ఏమి జరగలేదన్నట్టు ఇప్పటికి కూడా ఎటువంటి విచారణ గాని చర్యలు కానీ తీసుకోలేదంటే వారి ఉద్యోగ బాధ్యత ఎంత మాత్రం ఉందో ధర్మవరం ప్రాంత ప్రజలే అర్థం చేసుకోవాలి.

## దేశ రక్షణలో సైనికులు, మాజీ సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి





ర్యాలీని ప్రారంభించడం జిల్లా కలెక్టర్, విరాళాలు సేకరిస్తున్న జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**

**అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 07 ప్రభాతవార్త**

దేశ రక్షణలో సైనికులు, మాజీ సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. సాయుధ దళాల పతాక నిధికి తన వంతు విరాళాన్ని హుండిలో వేసి..సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కు పుష్పగుచ్ఛం అందించి, కలెక్టర్ చొక్కా జేబుపై సూచకంగా ఆర్మీ సాయిధ దళాల పతాక నిధి స్టికర్ ను అతికించి, విరాళాన్ని అందించి నందుకు, అర్హులైన మాజీ సైనికులకు భూమి కేటాయింపుకు చర్యలు చేపట్టినందుకు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో దాతల నుండి సాయిధ దళాల పతాక నిధికి 6.68 లక్షల విరాళాలను సేకరించామని జిల్లా సైనిక సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప కలెక్టర్ కు వివరించగా, అంతకుముందు సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించి, విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప మాట్లాడుతూ దేశ సరిహద్దుల రక్షణలో అహర్నిశలు ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి దేశ సేవ చేస్తున్న సైనికులు, అమర జవాన్లు, మాజీ సైనికుల కుటుంబాలకు అండగా మేమున్నామని, పౌర సమాజం తమ వంతుగా సైనికులకు ఇచ్చే గౌరవ సూచనగా 1949 నుండి ప్రతి ఏటా డిసెంబర్ 7 న సాయుధ దళాల పతాక నిధి దినోత్సవాన్ని భారత రక్షణ శాఖ రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్నాయని, సైనికుల స్ఫూర్తి తో ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ యువత సైన్యంలో చేరాలని, దేశ సేవ చేయాలని కోరారు. మన సైనికులు, అమర వీరులకు, మాజీ సైనికులకు మన రాష్ట్ర ప్రభుత్వం, సైనిక సంక్షేమ శాఖ అండగా ఉంటోందని, ఇటీవల ఆపరేషన్ సింధూర్ లో అమరుడైన శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా అగ్నివీర్ స్వర్గీయ మూడ్ మురళి నాయక్ తల్లి తండ్రులకు మన రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని, 5 ఎకరాల భూమిని, 300ల చదరపు గజాల ఇంటి స్థలాన్ని అందజేసిందని ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మురళి నాయక్ సమాధిని పాల రాతితో నిర్మించామని, సమాధి వరకు రూ 16 లక్షలతో సిమెంట్ రోడ్డును శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ వేయించారని, పుట్టపర్తిలో మురళి నాయక్ విగ్రహ ఏర్పాటుకు సైనిక సంక్షేమ శాఖ చర్యలు చేపట్టిందని వివరించారు. ర్యాలీలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మశ్రీ, మాజీ సైనికుల సంఘం నాయకులు విశ్వేశ్వర రావు, వీర్ నారీలు పాల్గొని సాయుధ దళాల పతాక నిధికి విరాళాలను అందించారు. అలాగే హరే రామ హరే కృష్ణ భక్తుడు రవిశంకర్ పది వేల రూపాయల విరాళం చెక్కును అందజేశారు. పలువురు మాజీ సైనికులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, సిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమరనాథ్, అనిల్, రమాదేవి ర్యాలీలో పాల్గొన్నారు.

## అమ్మవారి వెండిఆభరణాలు, విలువైన వస్తువులను చోరీ చేసిన ఆలయ ఈవో

**- పోలీసుల అదుపులో ఈఓ - ఈవో మురళీకృష్ణను సస్పెండ్ చేయాలని భక్తులు డిమాండ్**

**కదిరి ,డిసెంబర్ 7 ప్రభాతవార్త**

కదిరి రూరల్ మండలం యర్రదొడ్డి గంగమ్మ గుడి ఆలయంలో ఈవో మురళీకృష్ణ పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు భక్తాళుడు తీవ్రస్థాయిగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు కొంగుబంగారంగా వెలిసిన, తమ ముక్కుకున్నకోర్కెలు తీర్చే అమ్మవారైనా ఎర్రదొడ్డి గంగమ్మ గుడిలో అమ్మవారి వెండి ఆభరణాలు విలువైన వస్తువులు కాజేయ చేయడానికి ఈవో పాల్పడిన ఇంతటి అఘాయిత్యంపై పలువురు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఎర్రదొడ్డి గంగమ్మ కన్నులు తెరిస్తే ఆమె ఆగ్రహానికి గురి అయితే పుట్టగతులు ఉండవన్న సంగతి మరిచి ఈ ఘటనకు పాల్పడిన ఈవోపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం అమ్మవారి వెండి ఆ భరణాలు చీరలు ఆటోలో తరలిస్తుండగా గమనించిన భక్తులు గ్రామస్తులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం రూరల్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఆలయ ఈవో మురళీకృష్ణను అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు. ఆలయ అధికారులు ఇన్స్పెక్టర్ ప్రసాద్ తదితరులు కదిరికి చేరుకొని పోలీసులు ఆలయ ఉన్నత స్థాయి అధికారులు ఈవో మురళీకృష్ణను విచారణ చేసున్నట్లు తెలుస్తోంది. ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో ఈవో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న విషయాన్ని గమనించి స్థానికులు భక్తులు పసిగట్టి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నల్లచెరువు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాలపాటి దిన్నే ఆంజనేయ స్వామి ఆలయంకు ఇన్‌చార్జ్ ఈవోగా కొనసాగుతూ అక్కడ కూడా పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తుంది. శ్రావణమాసంలో అన్నదానంకు భక్తులు అందజేసిన విరాళాలకు రసీదులు ఇవ్వకుండా కాజేసినట్లు ఆరోపణలు వినిపిస్తుంది. ప్రైవేట్ వ్యక్తులను ఏర్పాటు చేసుకొని అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పూర్తిస్థాయిలో విచారణ చేపడితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయని పలువురు భక్తులు, ప్రజా సంఘాలు, డిమాండ్ చేస్తున్నారు.



పోలీసుల అదుపులో ఆలయ ఈఓ దంపతులు

02ATP07_02ATP07.qxd 07-12-2025 PM 11:28 Page 1



## ఏపి మండల సమైక్య నూతన కమిటీ ఎన్నిక

- గోరంట్ల మండల అధ్యక్ష, కార్యదర్శులుగా సుకన్య, మంజుల, సువర్ణలు ఎంపిక



నూతనంగా ఎన్నికైన మండల కమిటీ

**గోరంట్ల, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

గోరంట్ల మండల కేంద్రంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా నాయకురాలు జయలక్ష్మమ్మ, సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు. మహిళా సమైక్య మహిళల సమస్యల కోసం పనిచేస్తుందని సాధించేంత వరకు కృషి చేస్తుందని మహిళలకు పురుషులతో సమానంగా చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని, ఆడపిల్ల అర్ధరాత్రి సమయంలో నడిరోడ్డుపై నడిచే పరిస్థితి రావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల మొండి ప్రేమ చూపిస్తున్నాయని మహిళలంతా కలిసి మన హక్కుల కోసం మనం ప్రభుత్వంతో పోరాటం చేయాలని, అదేవిధంగా ఇళ్ల లేని పేదలు ఇళ్ల బాడుగలు కట్టలేక మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ప్రభుత్వం వెంటనే మహిళల పేరు మీద ఇంటి పట్టాలు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వమే ఇళ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు, సిపిఐ నాయకులు మహిళలకు మద్దతుగా మేము కూడా పని చేస్తామని మండల కార్యదర్శి వెంకటేషులు, మండల నాయకులు సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల మహిళా సంఘం మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ నాయకురాలుగా కామ్రేడ్ సుకన్య, సహాయ కార్యదర్శిగా మంజుల సువర్ణమ్మను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా 9 మంది మండల కార్యవర్గ సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## బాబు, పవన్‌లకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

**గోరంట్ల, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంద్రధనస్సు పథకం విభిన్న ప్రతిభావంతులకు వెలుగు నింపిందని ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు మండల విభిన్న ప్రతిభావంతులు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తూ మండలంలోని విభిన్న ప్రతిభావంతులు హాజరై ఈ కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి పాల్గొన్నారు.

ఐకమత్యంగా కృషి చేస్తే

## స్థానిక సంస్థల్లో విజయం మనదే

-వైకాపా పార్లమెంట్ పరిశీలకుడు రమేష్‌కుమార్‌రెడ్డి



ఎంపిపి నూతన గృహాన్ని సందర్శిస్తున్న రమేష్‌కుమార్‌రెడ్డి

**లేపాక్షి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐకమత్యంగా కృషి చేస్తే విజయం సాధించవచ్చునని వైకాపా పార్లమెంట్ పరిశీలకుడు రమేష్‌కుమార్‌రెడ్డి లేపాక్షి వైకాపా నేతలకు సూచించారు. ఆదివారం ఎంపిపి వెంకటరత్నమ్మ, నారాయణ స్వామి నూతన గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో వైకాపా స్థితిగతులపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐకమత్యతో కృషి చేస్తే స్థానిక సంస్థల్లో విజయం సాధించవచ్చన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారన్నారు. దీనిని మనం అవకాశంగా మార్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్య క్రమంలో జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి, కోడిపల్లి సర్పంచు మంజునాథ్, వైసిపి ముఖ్య నాయకులు జెకె ప్రభాకర్, నాగేపల్లి శంకర్‌రెడ్డి, ప్రసాద్, కోడిపల్లి లక్ష్మి నారాయణరెడ్డి, వెంకటేష్, అనిల్, శీనా, శ్రీరాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదానానికి రూ.10 వేలు అందజేత

**లేపాక్షి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో వెలసిన ఆయప్ప స్వామి ఆలయంలో నిత్య అన్నదానానికి బస్టాండ్ కాంట్రాక్టర్ సెపుల్ల 10 వేల రూపాయలను అంద జేశారు. ప్రతి ఏటా అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప మాలదారులకు ఉచిత అన్నదాన కార్య క్రమం గురుస్వామి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోంది. ఈ ఏడాది కూడా అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. పలువురు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం జరుగుతోంది. ఇందులో భాగంగా అన్నదానానికి సెపుల్ల 10 వేల రూపాయలను ఆదివారం అందజేశారు.

## శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు

**రొళ్ల డిసెంబర్7 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రొళ్ల కొండ వద్ద వెలసిన శివాలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆరుద్ర నక్షత్రాన్నీ పురస్కరించుకుని శ్రీ ఉమామహేశ్వర స్వామికి తెల్లవారుజామున బ్రాహ్మీ ముహూర్తంలో సుప్రభాత సేవ, లఘున్యాసపారాయణం,శ్రీ రుద్రం పూజలు నిర్వహించారు.అనంతరం పంచామృతమ్ ,వివిధ అభిషేక ద్రవ్యాలతో అభిషేకాలతో స్వామి వారికి విశేష పూజ,మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద వినియోగం చేశారు.



**స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం ➤**

## గుండుమల కేజీబీవీ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



కేజీబీవీ విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాజు

**మడకశిర టౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త**

మడకశిర మండల పరిధిలోని గుండుమల జూనియర్ కళాశాల కాస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని ఆదివారం మడకశిర ఎమ్మెల్యే రాజు ఆకస్మిక తనిఖీ చేయడం తో విద్యార్థినులు పలు సమస్యలు ఎమ్మెల్యే రాజు దృష్టికి తీసుకొచ్చారు రెండు వందల మంది విద్యార్థులకు గాను రెండు స్నానపు గదులు ఉన్నాయని మెరుగైన వసతులు లేవని తెలిపారు. స్వయంగా ఎమ్మెల్యే విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు.

అనంతరం కేజీబీవీ పాఠశాలలో ఆకస్మిక తనకి నిర్వహించగా కుళ్ళి పోయిన కూరగాయలు అరటి పండ్లను ఎమ్మెల్యే పరిశీలన చేసి ఎస్. వో పై ద్వజమెత్తారు. విద్యార్థులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. త్వరలో మీ సమస్యలను పరిష్కరిస్తాను హామీ ఇవ్వడంతో విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## రాష్ట్ర స్థాయి ఏఎం సి సమావేశంలో పాల్గొన్న చైర్మెన్ పూల శివప్రసాద్





రాష్ట్రస్థాయి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ల సమావేశంలో పాల్గొన్న పూల శివప్రసాద్ దృశ్యం.

**కొత్తచెరువు డిసెంబర్ 7 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో నూతనం గా ఎంపికైన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ లు సమావేశం ను విజయవాడలో నిర్వహించారు ఈ సమావేశానికి పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ హాజరయ్యారు ఈ సమావేశంలో రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ గా నంద్యాల చైర్మన్ హరిబాబు ఎంపిక కాగా, ఉపాధ్యక్షులుగా మదనపల్లి చైర్మన్ జనసేన నాయకులు జంగాల శివరాం ను ఏకగ్రీవంగా ఎంపికయ్యారు ఈ సందర్భంగా వారికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు చైర్మన్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో మార్కెట్ యార్డ్ వ్యవస్థలను ఇస్తాను సారం గా నిర్వీర్యం చేశారు వాటిని ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం పునర్జీవనం పోసి మార్కెట్ వ్యవస్థని బలోపేతం చేసి రైతులకు అండగా నిలుస్తుంది అన్నారు, ప్రభుత్వం రైతుకు భరోసాగా నిలిచే పలు అంశాలను ఈ సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు అంతే కాకుండా అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడటం కారణంగా విదేశీయులకు ఎగుమతి కావలసిన మన పంటలు ఆగిపోతున్నాయన్నారు, అదేవిధంగా రైతులు క్యాన్సర్ సంబంధిత వ్యాధులకు గురి అవుతున్నారు, రైతులకు అవగాహన కల్పించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచి పంట నాణ్యత విలువలను మరియు రైతు ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యతగా మన అందరి పైన ఉందన్నారు

## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న జడ్పిటిసి



స్వామివారి ఆశీస్సులు అందుకుంటున్న జడ్పిటిసి అనంతరాజు

**రొళ్ల డిసెంబర్7 ప్రభాతవార్త**

మండలంలోని పిల్లిగుండ్ల గ్రామ సమీపంలోని దేవరబండ వద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆదివారం వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపనలో వైఎస్సార్ సీపీ నేత, స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అనంతరాజుకు శాలువ కప్పి పూల మాలవేసి మెమోంటో అందజేసి సన్మానించారు. తదుపరి కమిటీ ద్వారా భక్తులకు అన్నదానం చేశారు.

## ఘనంగా భక్త కనకదాసు జయంతి ఉత్సవాలు



ఉత్సవంలో మహిళలు, గ్రామస్థులు

**పరిగి డిసెంబర్7 ( ప్రభాతవార్త)**

సత్య సాయి జిల్లా పరిగి మండలం లోని తిరుమల దేవర పల్లి గ్రామంలో కురుబ ల ఆరాధ్య దైవం భక్త కనక దాసు జయంతి ఉత్సవా లను గ్రామ ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించారు, మహిళలు జ్యోతులు మోసి మొక్కులు చెల్లించు కున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలు, పురుషోత్తం,నాయకులు గ్రామ ప్రజలు పెద్దయెత్తున పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష

**64 మంది విద్యార్థులు గైర్హాజరు.**

**కొత్తచెరువు డిసెంబర్ 7 ప్రభాత వార్త**

2025-26 విద్యా సంవత్సరానికి గాను నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ( యన్ ఎంఎంఎస్ ) ఆదివారం జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిసిందని డీఈవో కృష్ణప్ప ,ప్రభుత్వ పరీక్షల సహాయ పరిశీలకులు లాజర్ లు తెలిపారు ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 13 పరీక్షా కేంద్రాలలో పరీక్ష జరిగింది ఈ పరీక్షకి జిల్లా వ్యాప్తంగా 2696 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా వారి లో 2632 మంది విద్యార్థులు మాత్రమే పరీక్ష కి హాజరు కాగా 64 మంది విద్యార్థులు పరీక్ష కి గైర హాజరయ్యారు. ఈనెల 8వ తేదీన ఎన్ఎంఎంఎస్ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీ వెబ్సైట్ [illegible] నందు అందుబాటు లో ఉంచబడును. ప్రాథమిక కీ లో అభ్యంతరాలు ఉంటే ఈనెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు సంబంధిత స్కూల్ లాగిన్ లో గ్రీవెన్స్ లింక్ ద్వారా స్వీక రించబడును.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత



గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**రొద్దం, డిసెంబర్ 7, ప్రభాతవార్త**

తెలుగుదేశం యువ నాయకుడు శేషాపురం అరుణ్ కుమార్ రెడ్డి గృహప్రవేశ కార్యక్రమానికి ఆదివారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి సవితకు అరుణ్ కుమార్ రెడ్డి దంపతులు సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి నాయకులు మహిళలు గ్రామస్తులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

సంధారాఘవ యోగాఅసోషియేషన్

## షెడ్ నిర్మాణానికి సంధారాఘవ విరాళం



విరాళాన్ని అందజేస్తున్న చేనేతప్రముఖులు, టీడీపీనాయకులు

**ధర్మవరంటౌన్, డిసెంబరు 7 ప్రభాతవార్త**

ధర్మవరం యోగా అసోసియేషన్ షెడ్ నిర్మాణానికి చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సంధారాఘవ విరాళాన్ని ఆదివారం అందజేశారు. యోగా అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు గాజుల సోమేశ్వరరెడ్డికి సంధారాఘవ, సంధారవీంద్రలురూ.25వేలు విరాళాన్ని అందజేశారు. సంధారాఘవ మాట్లాడుతూ.. సమాజంలో ఆరోగ్యవంతమైన, మనోవికాసాన్ని పెంచే యోగా కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు కొనసాగించేందుకు తనవంతు సహాయం అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ధర్మవరం యోగా అసోషియేషన్ సభ్యులు ఈశ్వరయ్య,కట్టారవికుమార్, సాయిప్రసాద్, కరెంట్ ఆది, నాగరాజు, దాసరిశ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరానికి అనూహ్యస్పందన



కంటిపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**ధర్మవరంటౌన్, డిసెంబరు 7 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. యువర్స్ పౌండేషన్, బెంగళూర్ లయన్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఈ ఉచితకంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 90 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో 46 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపికచేసినట్టు యువర్స్ పౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు శీలానాగేంద్ర, జయరాంలు తెలిపారు. ఈ వైద్యశిబిరం దాతలు పామిశెట్టి నాగభూషణం, నారాయణ స్వామి జ్ఞాపకార్థం పామిశెట్టి లక్ష్మీకాంతమ్మ, పామిశెట్టినందకుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువర్స్ పౌండేషన్ ప్రతినిదులు రేణిగుంట వెంకట నాగార్జున, జాయింట్ సెక్రటరీ గర్రెరమేష్ బాబు, పోలాప్రబాకర్, వైకేశ్రీనివాసులు, రాధాకృష్ణ, కేతాలోకేశ్, రామాంజినేయులు, సత్రశాల మల్లికార్జున, షేక్ సికిందర్ పాల్గొన్నారు

## అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు





సమావేశంలో మాట్లాడుతున్న హరీష్ బాబు

**తాడిమర్రి డిసెంబర్ 7 (ప్రభాతవార్త)**

ఈ నెల 11న జరగనున్న వాజ్పేయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయాలని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో ఆదివారం బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ ప్రధాన మంత్రి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం బిజెపి కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని రెట్టించిన ఉత్సాహంతో. ధర్మవరంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై పార్టీ ని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, మండల ప్రధాన కార్యదర్శి, అర్వేటి ఆనంద్, గంగాధర్,రాజ శేఖర్ నాయుడు,వైస్ ఎంపీపీ కృష్ణమ నాయుడు, అదినారాయణ, గంగయ్య, రమణ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కనకదాసు జయంతి వేడుక

- పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు గ్రామస్తులు



కళశాలతో మహిళలు

**రొద్దం. డిసెంబర్ 7 ప్రభాతవార్త.**

గోనిమేకలపల్లి గ్రామంలో కనకదాసు జయంతిని కురుబ కులస్తులు గ్రామస్తులు అట్టహాసంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఉదయాన్నే పూజా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించి మహిళలు కలశాలు ఎత్తుకొని గ్రామ పురవీధుల్లో తిరిగి అనంతరం వారి మొక్కులు తీర్చుకున్నారు గ్రామంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచా పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు ఇతర గ్రామాల నుండి వచ్చిన బంధువులతో ఆ ప్రాంతం కిక్కిరిసిపోయింది ఈ కార్యక్రమంలో అశ్వర్థ రవి రామంజి పోతులయ్య సురేష్ చిన్న మైలేరి అంజనప్ప మనోహర్ వెంకటేశు ఆంజనేయులు కులస్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న విభిన్న ప్రతిభావంతులు

**పుట్టపర్తి (కల్చరల్), డిసెంబర్ 07, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ దివ్యాంగ హక్కుల పోరాట సమితి, అనంత దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇంద్రధనస్సు లాంటి ఏడు సంక్షేమ పథకాలను విభిన్న ప్రతిభావంతుల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పుట్టపర్తి పట్టణం గణేష్ సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఆంధ్రప్రదేశ్ దివ్యాంగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పిఎండి షఫీ, జిల్లా అధ్యక్షులు ఎంకే రామాంజనేయులు, సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ నాయక్, మహిళా జిల్లా కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షురాలు భూదేవి, రామగిరి చెన్నై కొత్తపల్లిమండల కన్వీనర్లు మారుతి ఈశ్వర, బుక్క పట్నం మండలం నుంచి గజేంద్ర పుట్టపర్తి మండలం నుండి వీరేష్, ధనుంజయ, గంగాద్రి,జానకిరామయ్య,ఆంజనేయులు,వెంకటరాముడు పాల్గొన్నారు.

## గురు ప్రసాద్ కుటుంబంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిటిసి మహబూబ్ బీ



గురు ప్రసాద్ కుటుంబంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీటీసీ

**అనంతపురం రూరల్, డిసెంబర్ 07 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ చైతన్య కాలనీ లో నివసించే గురుప్రసాద్ తన కుమారుడు పుట్టిన వెంట్రుకలు కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ మహబూబ్ బీ మరియు వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి, నాగమణి, ఆరిఫా, పాల్గొన్ని గురు ప్రసాద్ కుమారుడుని ఆశీర్వదించారు.

## ఆశ్రమంలో విద్యార్థులకు చక్కటి అవగాహన సదస్సు మరియు అన్నదానం

**అనంతపురం రూరల్, డిసెంబర్ 07 ప్రభాతవార్త**



విద్యార్థులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్. డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో ఎయిమ్ ఫర్ సేవా శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో 34 మంది విద్యార్థులకు అన్నదానం చేశారు. ఆదివారం కోవూరునగర్ లో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో విద్యార్థులకు ట్రస్ట్ సభ్యులు రేజీ కొరియన్ సహకారంతో అన్నదాన కార్యక్రమం చేయడమైనది. పిల్లలకు అవగాహన సదస్సులో భాగంగా పద్యం చెప్తే పది రూపాయలు అనే ప్రయత్నంలో పిల్లలకు తెలుగులో పద్యం చెప్పి, భావం చెప్పడం స్టేజ్ ఫియర్ లేకుండా చేయడము బాగా మాట్లాడడం నేర్పించడమైనది. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సేవాభావం అలవర్చుకోవాలని, కోపం ఆవేశం వీటికి దూరంగా ఉంటూ వినయ విధేయతలతో జీవించాలని విద్యార్థులకు సూచించారు. మనం ఒక్కటే కాకుండా అందరూ బాగుండాలని మనస్తత్వాన్ని కలిగి ఉండాలని చెప్పారు. వీలున్న ప్రతి ఒక్కరూ చదువుకుంటున్న విద్యార్థులకు ఏదో ఒక రూపంలో వారి అవసరం నిమిత్తం సహాయం చేయాలన్నారు. ఇవాళ విద్యార్థుల ఆకలి తీర్చడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు స్వామి సత్యాత్మానంద, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

## మేడాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో రోటరీ క్లబ్ ధర్మవరం మిడ్ టౌన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి వైద్యులు, టెక్నీషియన్స్ రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి బీపీ, షుగర్ వంటి టెస్టులు చేశారు. ఈ పరీక్షలలో ఆపరేషన్‌కు అర్హులైన వారిని ఎంపిక చేసు కోవడం జరిగింది. ప్రత్యేక బస్సులో రోగులను బెంగళూరులోని చంద్ర కంటి ఆసుపత్రికి తరలించారు. వైద్య శిబిరానికి దాదాపు 70 మంది కంటి రోగులు హాజరుకాగా 34 మంది ఎంపికయ్యారు.

బెంగళూరులోని చంద్ర కంటి ఆసుపత్రికి తరలించడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణం తెలిపారు. ఆపరేషన్ అనంతరం రోగులను బస్సులో వారి గ్రామాలకు చేర్చడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైద్య సిబ్బందికి రోగులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షులు స్థానిక పెద్దలు హాజరయ్యారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహణ పట్ల రోటరీ క్లబ్ వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బత్తలపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

మండలంలోని కట్టకిందపల్లి సబ్ స్టేషన్లో 8 ఎంవిఏ ట్రాన్స్ ఫార్మార్ కొత్తది ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో8వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బత్తలపల్లి ట్రాన్స్కో ఏఈ శివయ్య ఆదివారం ఒక ప్రకటలో తెలిపారు. కావున కట్టకిందపల్లి సబ్ స్టేషన్ కింద ఉన్నటువంటి గ్రామాల రైతులు, ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు. పనులు పూర్తికాగానే విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు.

04ATP07_04ATP07.qxd 07-12-2025 PM 11:22 Page 1



# అట్టహాసంగా ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం

## పంపనూరును ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా మారుద్దాం..!

## సౌచాలయాల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు డిసెంబర్ 7 ప్రభాతవార్త

పంపనూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా మారుద్దామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. ఆదివారం ఆలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకరోత్సవం అట్టహాసంగా జరిగింది. ఆలయ నూతన కమిటీ ప్రమాణహోత్సవానికి ముఖ్య అథితిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు అర్చకులు, అధికారులు, అలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆమె సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, మంజునాద్ స్వామి, పార్వతిదేవి అమ్మ వారును దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యాం స్వచ్ఛ భారత్ మిషన్ నిధులు రూ,30 లక్షలతో 22 సౌచాలయా లు(మరుగు దొడ్లు) నిర్మాణానికి భూమి పూజ నిర్వహిం చారు. తర్వాత ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారంలో పాల్గో న్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత అధ్వర్యంలో అధికారులు ఆలయ కమిటీ చైర్మెన్ వేణుగోపా ల్‌రెడ్డి, కమిటీ సభ్యులు రేనాటి నాగేశ్వర్‌రెడ్డి, సీతరాం మోహన్, యం,ఆన ంద్, గోవింద నాయక్, రామకృష్ణ శర్మ, బొమ్మక్క, విజయ లక్ష్మి, రామ క్క, రామకృష్ణ ఎన్నికైన నూతన అలయ పాలక మండలి సభ్యులతో ప్రమా ణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మె ల్యే మాట్లాడుతూ అధికారులు ఆలయ అభివృద్ధికి రూ,14,50 కోట్లు కావాలని అంచనా వేశారన్నారు. నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రి, దేవా దాయ శాఖ మంత్రిల వద్దకు వెళ్దామని,



సౌచాలయాల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే



ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత,

ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాన్నారు. భక్తు అవసరాల కోసం 30 లక్షలతో ఖర్చుతో మరుగుదొడ్లు నిర్మిస్తున్నా మని, పం పనూరు బస్టాండ్ వద్ద, శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం భక్తుల సౌకర్యాం కూడా మరుగు దొడ్లు నిర్మించుటకు ప్రణాళిక తయారు చేశామన్నారు. పంపనూరులో గల పుణ్య క్షేత్రాలను రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకొస్తాన ని, ఆ విధంగానే ఆలయాన్ని తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే సునీత పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ బాబు, ఎంపిడిఓ లక్ష్మినరసింహ, తెదేపా మండల ఇంఛార్జ్ ధర్మవరపు బాలాజీ, మండల తెదేపా నాయకులు శశాంక్‌చౌదరి, కృష్ణమె హన్‌చౌదరి, వెంకట నారాయణ, సూరి, వేణుగోపాల్, అక్కులప్ప, పూల ఓబుళపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

## - జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపు

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 7 ప్రభాతవార్త

ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఈగల్ విభాగం ఆకే. రవికృష్ణ సూచనలు మేరకు యువతను మత్తు పదార్థాల మాయాజాలం నుంచి దూరంగా ఉంచి, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచే లక్ష్యంతో అనంతపురం నగరంలో డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రో అన్న నినాదంతో అవగా హన సైకిల్ ర్యాలీ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్వయ ంగా ర్యాలీని ప్రారంభించి ఆయన సైకిల్ తొక్కుతూ ర్యాలీలో ముందుం డసా గారు. ఈ ర్యాలీ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ప్రారంభమై అంబేద్కర్ సర్కిల్, సప్తగిరి సర్కిల్, సుభాష్ రోడ్డు, క్లాక్ టవర్, ఎన్టీఆర్ సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, పాతవూరు, తాడిపత్రి బస్టాండు, గాంధీబజార్, సంగమే ష్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఈ సందర్భ ంగా జిల్లా ఎస్పీ మాట్లా డారు. డ్రగ్స్ యువత భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సమస్య. ఈ ర్యాలీ వంటి కార్యక్రమాలు యువతలో అవగాహన పెంచడంతో పాటు, ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహిస్తాయి అని అన్నారు. ఆకతా యితనంగా, కిక్ కోసం తీసుకునే ఈ గంజాయి, మాదక ద్రవ్యాలు మరణా నికి తీసుకెళ్తాయని, స్నేహితులు, సహచరులు అడిగారని, ఒత్తిడి నుండి బయటకు రావాలని ఈ డ్రగ్స్ కి అలవాటు పడితే క్రమంగా అది మిమ్మల్ని బానిసలుగా మార్చి, మీ జీవితాలను చిత్తు చేస్తాయని కావున జాగ్రత్త వహించాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లి బాధ్యత తీసుకోవాలని, పిల్లల నడవడి కను, ప్రవర్తనను సరిచేయవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నదని తెలిపా రు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, క్రీడాకారులు, పోలీసు సిబ్బంది, ఎన్జీవో లు, మరియు స్థానిక యువత పాల్గొన్నారు. మార్గమధ్యంలో యువతకు డ్రగ్స్ ప్రమాదాలు, మానసిక శారీరక ఆరోగ్యంపై దుష్ప్రభావాలు గురించి నిపుణులు సూచనలు ఇచ్చారు. ఎవరైనా గంజాయి వినియోగం, విక్రయం మరియు సరఫరా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కి గాని, డయల్ 112 నంబర్ కి గాని, స్థానిక పోలీస్ వారి దృష్టికి గానీ తీసుకురావాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీస్ అధికారులు సూచించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, డిటిసి డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, డిస్కవర్ అనంతపురం అనిల్‌తో పాటు, సి.ఐ లు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్, జగదీష్, శేఖర్, ఆర్ ఐ పవన్ కుమార్, ఈగల్ విభాగం సి.ఐ జయపాల్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ హనుమంతు, ఆర్ ఎస్ ఐ లు హోంగార్డ్ ఇన్చార్జి రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం సభ్యులు జాఫర్, బాబ్జాన్, మగ్బూల్, రమేష్ నాయక్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, శివ, జిల్లాలోని హోంగార్డులు, ఏ.ఆర్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభించిన జిల్లా ఎస్పీ



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ

# సోమల ప్రకాష్ కి భాజపా కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పదవి

## కష్టానికి లభించిన ఫలితం పార్టీ శ్రేణుల ప్రశంసలు

ముదిగుబ్బ. డిసెంబర్ 7 (ప్రభాతవార్త).

సత్య సాయి జిల్లా ముదిగుబ్బ గ్రామానికి చెందిన సోమల ప్రకాష్ నాయుడు భాజపాలు క్రమశిక్షణ గల కార్యకర్తగా అంచలంచలుగా ఎదిగి తాజాగా కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షునిగా నియమితులవడం స్థానికంగా కార్యకర్తలకు ఆనందాన్ని నింపింది. ఆయన దీర్ఘకాల సేవలు. పార్టీ పట్ల నిబద్ధత. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎదిగిన తీరు ప్రశంసనీయం అని పలువురు బిజెపి నాయకులు అభిప్రాయపడ్డారు. గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో సులుకైన నాయకుడిగా పనిచేస్తూ పార్టీ అధిష్టానం ఆయన పనిచేసే తీరు క్రమశిక్షణను గుర్తించి మొదట పట్టణ అధ్యక్షునిగా నియమించింది. అనంతరం జిల్లా కమిటీ సభ్యునిగా రాష్ట్ర కమిటీ సభ్యునిగా కిషన్ మోర్చా కో కన్వీనర్ గా పలు బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించారు. ఈ ప్రయాణంలో వచ్చిన ప్రతి అవకాశం ఆయన సామర్థ్యాన్ని మరింత మెరుగ్గా రుజువు చేసిందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో వ్యక్తం అవుతోంది. తాజాగా ఆదివారం జరిగిన జిల్లా సమావేశంలో సోమల ప్రకాష్ కు జిల్లా కిషన్ మోర్చా అధ్యక్ష పదవి అధికారికంగా ప్రకటించగా జిల్లా అధ్యక్షులు చేతులు మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్ష పదవికి ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారికి కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమార్ స్వామి గారికి సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ గారికి మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకటేష్, దేశ నారాయణ. అశోక్ కుమార్. పీవీ శివకుమార్. గంగులప్ప తదితరులు పాల్గొన్నారు



నియామక పత్రం అందుకుంటున్న దృశ్యం

# జీవితాన్ని తీర్చిదిద్దే శక్తి, టీమ్ వర్క్, క్రమశిక్షణ, లీడర్షిప్ వంటి గుణాలను క్రీడల ద్వారా నేర్చుకోవాలి

## - అడిషనల్ ఎస్పీ యర్లగడ్డ ప్రసాద్ - అంగరంగ వైభవంగా ముగిసిన పీవీకెకె ఇంజినీరింగ్ కళాశాలలో స్పోర్‌టెక్-2కె25 క్రీడా మహోత్సవం

అనంతపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్తబ్యూరో

క్రీడలు జీవితాన్ని తీర్చిదిద్దే శక్తి, టీమ్ వర్క్, క్రమశిక్షణ, లీడర్షిప్ వంటి గుణాలను క్రీడల ద్వారా నేర్చుకోవాలని అడిషనల్ ఎస్పీ యర్లగడ్డ ప్రసాద్ విద్యార్థులకు సూచించా రు. ఆదివారం పీవీకెకె ఇంజనీ రింగ్ కళాశాల (అటాన మస్)లో గత మూడు రోజులు గా జోష్ గా సాగిన ఇంటర్ జూనియర్ కళాశాల ల క్రీడా మహోత్సవం స్పోర్‌టెక్ 2కె25ను అంగరంగ ముగించారు. వందలా ది మంది విద్యార్థులు పాల్గొన డంతో క్రీడలు ఉత్తేజభరితంగా కొనసాగి విద్యార్థుల్లో పోటీ శక్తిని మరింతగా పెంచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా అడిషనల్ ఎస్పీ (ఆర్వి ఈట) యర్లగడ్డ ప్రసాద్ విచ్చేసి విజేతలకు పతకాలు, ట్రోఫీలు ప్రధానం చేశారు. అన్ని విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినం దించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల ను రెండింటినీ సమానంగా అభివృద్ధి చేసుకున్న విద్యార్థులే భవిష్యత్తులో ముంద ంజలో ఉంటారు అని సూచించారు. స్పోర్‌టెక్-2కె25 ముగింపు సందర్భం గా శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా.కిషోర్ పల్లె మాట్లా డుతూ ..ప్రతి ఏటా క్రీడా వసతులను మరింత విస్తరించి, జాతీయ- అంతర్జాతీయ స్థాయి లో రాణించే అథ్లెట్ల తయారీ ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మా కళాశాల ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థుల్లో ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొ ందించడంలో క్రీడలు కీలకం అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.రమేష్ బాబు మాట్లాడుతూ.. ఈ మూడు రోజులలో విద్యార్థులలో కనిపించిన ఉత్సాహం, క్రీడాస్ఫూర్తి నిజంగా అభినందనీయ మైనది. ఇది వారికి భవిష్యత్తులో గొప్ప అనుభవంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. కబడ్డీ, క్రికెట్, బాస్కెట్ బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్‌తో సహ పలు విభాగాల్లో పోటీలు నిర్వహించగా విజేతలు అపూర్వ ప్రతిభను కనబరి చారు. భారీ హర్షధ్వానాల మధ్య పతకాలు, ట్రోఫీలు అందజేయ డంతో వేదిక పండుగ వాతావరణాన్ని సంతరిం చుకుంది. కార్యక్రమంలో కోశాధికారి పల్లె సిం ధూర, ప్రత్యేకాధికారి ప్రో.శ్రీని వాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, డీన్ డా.సంతోష్ కుమార్ రెడ్డి, పీవీకేకే డిప్లొమా ప్రిన్సిపాల్ డా. వైభవ్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్బారావు, ఏఓ డా.మనోహర్ రెడ్డి, కన్వీనర్లు డా.బాల సుబ్రమణ్యం, రవికుమార్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. పీవీకెకె క్యాంపస్ మొత్తం విద్యార్థుల కేరింతలతో మారు మోగి, స్పోర్‌టెక్-2కె25 ముగింపు కార్యక్రమం అద్భుతంగా, సందడిగా, స్మరణీయంగా నిలిచింది.



అడిషనల్ ఎస్పీ యార్లగడ్డ ప్రసాద్ మాట్లాడుతున్న దృశ్యం





బహుమతులు పంపిణీ చేస్తున్న అడిషనల్ ఎస్పీ, చిత్రంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, శ్రీ బాలాజీ విద్యా సంస్థల అధినేత పివి కృష్ణకిషోర్‌రెడ్డి





బహుమతులు అందుకున్న విద్యార్థినీలు

# దీపికా రాక కోసం భారీగా ఏర్పాట్లు

## - దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర టౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త. అంధుల టి 20 వరల్డ్ కప్ గెలిచిన కెప్టెన్ దీపిక రాక కోసం మడకశిర నియోజకవర్గ ప్రజలు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తోంది. ఇందుకోసం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దగ్గరుండి ఏర్పాటను పర్యవేక్షిస్తున్నార. ఆదివారం పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నుండి జూనియర్ కళాశాల వరకు భారీ ర్యాలీ ఏర్పాటు చేశారు. ఇందులో డిగ్రీ కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రైవేట్ కళాశాల విద్యార్థులు దాదాపు 6,000 మంది దాకా పాల్గొన్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. విద్యార్థులతో పాటు నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు.

ర్యాలీ అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో భారీ బహిరంగ సభ సన్మాన సభలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా జౌళి శాఖ మంత్రి కవిత మ్మ.కలెక్టర్ శ్యాం ప్రసా ద్. సినీ హీరో సాయి కుమార్.ఎస్పీ సతీష్ కుమార్. ఎమ్మె ల్యేలు బ ండారు శ్రావణి. పల్లె సింధూర రెడ్డి.ఆర్డిటి డైరెక్టర్ మంచు పెర్రర్. తదితరులు పాల్గొనను న్నారు.

నియోజకవర్గ ప్రజలు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన జయప్రదం చేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు.



జిల్లా కలెక్టర్ ఓ, ఆనంద్

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

## పలు కార్పొరేషన్ డైరెక్టర్లతో కలిసి స్వామి వారి దర్శనం

అనంతపురం డిసెంబర్ 7 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. 41రోజుల పాటు అయ్యప్ప దీక్షలో ఉన్న ఎమ్మెల్యే.. హైదరాబాద్ లో ఇరుముడి కట్టుకుని శబరిమలకు వెళ్లారు. సన్నిధానంలో ఇరుముడి సమర్పించి అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడి నుంచి నేరుగా తిరుమలకు ఆదివారం వెళ్లాడు . అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు కార్పొరేషన్ డైరెక్టర్లు, శ్రేయోభిలాషులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నాడు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష అనంతరం తిరుమలకు వచ్చి స్వామి ని దర్శించుకుంటుంటాని.. అందులో భాగంగా ఈసారి కూడా స్వామిని దర్శించుకున్నానన్నాడు. అయ్యప్ప, వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దీక్ష ముగిసిందన్నారు. మండలం రోజులకు పైగా అయ్యప్ప దీక్షలో ఉండటం ఎంతో మానసిక ప్రశాంతత నిచ్చిందన్నారు. ఆ స్వామి వారి కృపా, కటాక్షాలు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, బెస్త పవన్, టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.



తిరుమలలో ఎంఎల్ఏ దగ్గుపాటి ప్రసాద్

# హెచ్ఎల్‌సికి గండి - వాగుల పాలైన సాగునీరు

డి.హిరెహాళ్ డిసెంబరు 7 ప్రభాతవార్త

అధికారుల పర్యవేక్షణ లోపంతో తుంగభద్ర హై లెవెల్ కెనాల్ కు గండి పడి సాగునీరు వృథా అయ్యాయి. హెచ్ ఎల్ సి కి గండి పడ్డ విషయం రైతులు ఆదివారం వేకుజామున గమనించి హెచ్ ఎల్ సి సమాచారం అందించారు. డి.హిరెహాళ్ మండలం నాగలాపురం, బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు గ్రామాల మధ్య కాలువకు గండి ఏర్పడడంతో సాగునీరు వాగుల గుండా బందూరు సమీపంలో చిన్న హగిరికి వెళ్లాయి. రెండు గ్రామాల మధ్య హెచ్ ఎల్ సి కాలువ గట్టు 113/557 కి. మీ వద్ద చిన్న వంకకు నిర్మించిన అక్విడేట్ అండర్ టన్నెల్ సైడ్ వాల్ వద్ద గండిపడి దెబ్బతిని కూలిపోవడంతో నీరు ఓ మోస్తారుగా వృథాగా తరలి వెళ్లాయి. ఈ విషయమై నాగులాపురం రైతులు విచారం వ్యక్తం చేస్తూ సకాలంలో సమాచారమును అధికారులకు చేరవేయడంతో పెద్ద ప్రమాదం తప్పిందని వాపోయారు. సమాచార అందుకున్న హెచ్ ఎల్ సి అధికారులు డి ఈ దివాకర్ రెడ్డి, జేఈ అల్తాఫ్ లు సకాలంలో ఘటన ప్రాంతంకు చేరుకొని జెసిబి సహాయంతో సాగునీరు వృథా కాకుండా తాత్కాలికంగా అరికట్టారు.

అధికారులు ఈ చర్యలు చేపట్టకపోయి ఉంటే నాగలాపురం, ఉంతకల్లు సమీపంలోని వేయి కరాల్లోని పంట లు నీటి ఉధృతికి కొట్టుకుపోయి ఉండేవని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తమ నిర్లక్ష్య ధోరణిని విడనాడి నిరంతర పర్యవేక్ష ణ చేపట్టి సాగునీరు వృధా కాకుండా చర్యలు తీసుకుని హెచ్ ఎల్ సి కాలువ గట్లను నాణ్యతతో పట్టిష్టపరచాలని డి.హిరెహాళ్, బొమ్మనహాళ్ మండలాల రైతులు హెచ్ ఎల్ సి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ఆదేశం ఆగమేగాలపై మరమ్మత్తులు ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు హెచ్ ఎల్ సి కి గండిపడ్డ ఘటన స్థలం కు చేరుకుని తాత్కాలిక మరమ్మతులు చేశారు. డి.హిరెహాళ్, బొమ్మనహాళ్ మండలాల పరిధిలోని ఉంతకల్లు, నాగలాపురం మధ్య హెచ్ ఎల్ సి ప్రధాన కాలువకు పడ్డ గండిని అధికారులు తాత్కాలిక మరమ్మతులు కల్పించారు. ఎమ్మెల్యే కాలవ ఆదేశంతో హెచ్ ఎల్ సి డి ఈ ఉటా హుటిన తన సిబ్బందితో సంఘటనా స్థలం కు చేరుకుని ముందుగా నీటి ప్రవాహాన్ని అరికట్టి జెసిబి సహాయంతో పూడ్చివేత పనులు చేపట్టి గండిని పూడ్చి సాగునీరు వృధా కాకుండా అరికట్టారు.



నాగలాపురం వద్ద హెచ్ ఎల్ సి కాలువకు గండి



వృథాగా వెళుతున్న హెచ్ ఎల్ సి నీరు

# అక్రమ ఇసుక తరలిస్తున్న టిప్పర్, హిటాచీ సీజ్

శింగనమల, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల పెన్నానది పరివాహక ప్రాంతంలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను, ఇటాచీని శనివారం రాత్రి మైనింగ్ అధికారులు దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణాన్ని అడ్డుకోవాలని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల పోలీసులు, మైనింగ్ అధికారులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాలపై దాడులు చేసి పట్టుకున్నట్లు శింగనమల సిఐ కౌలుట్లయ్య, ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

స్వాధీనం చేసుకున్న వాహనం, ఇటాచీపై, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇళ్లకు, ప్రభుత్వ పనులకు ఇసుక రవాణా చేసుకోవాలి అనుకుంటే సంబంధిత అధికారులతో అనుమ తులు తీసుకోవాలని, అనుమతులు తీసుకున్న వారు సైతం పగలు మాత్రమే ఇసుకను రవాణా చేసుకోవాలన్నారు. రైతులు తమ పొలాలకు మట్టిని రవాణా చేసుకోవాలన్నా సంబంధిత అధికారులతో పర్మిషన్ తీసుకోవాలన్నారు. అక్రమ ఇసుకను నిరోధించేందుకు పోలీసులు ఎల్లప్పుడు కృషి చేస్తున్నారని, ఇదివరకే గార్లదిన్నె మ ండలంలో అక్రమంగా ఇసుక తరలి స్తున్న 11 ట్రాక్టర్లను పట్టుకుని మైన్స్ అండ్ జియాలజీ శాఖలకు అప్పగించినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక, మట్టి రవాణా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ కౌలుట్లయ్య తెలిపారు.



అధికారులు సీజ్ చేసిన ఇసుక టిప్పర్



ఇటాచిని స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 07 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు...నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ..నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారవైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నా మన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాల న్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# దేవుడిపైన రాజకీయాలు వద్దు..

## - అవసరమైతే దేవాలయ అభివృద్ధి కోసం కలిసి కృషి చేద్దాం

## - నియోజకవర్గ వైకాపా సమన్వయ కర్త డాక్టర్ సాకే శైలజానాథ్

శింగనమల, డిసెంబర్ 7 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంలోని చెరువు కట్టపై వెలిసిన దుర్గాంజినేయస్వామి వారిని ఆదివారం నియోజకవర్గ సమన్వయ కర్త మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం ఆయన ఆలయం వెలుపల మాట్లాడుతూ.. శింగనమల చెరువు కట్టపై వెలిసిన శ్రీ దుర్గాంజినేయస్వామి వారు పురాతన దేవస్థానం అని, గుడి నిర్మాణం శ్రీకృష్ణ దేవరాయల కాలంలో నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకు డు రమణ చారిని కలిసి ఇటీవల సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై ఆయనను అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే గ్రామ స్తులను అందరిని కలిసి వారి ఇంటి వద్దకే వెళ్లి 10 రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అర్చకుడు రమణ చారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, డా.శి వశంకర్‌రెడ్డి, నాగవర్ధన్‌రెడ్డి, మల్లికార్జున రెడ్డి, బోయ వెంకటప్ప, శింగనమల మత్స్య సంఘం అధ్యక్షులు వెంకటనారాయణ, దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి, జెల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ మ త్స్య సంఘం అధ్యక్షులు గోపాల్, ఎల్.రాజు, సోదనపల్లి గురుమూర్తిరెడ్డి, బికెఎస్ జడ్పిటిసి నీలం భాస్కర్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆంజినేయస్వామి పూజా కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్



ఆంజినేయస్వామి పూజా కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్

# సిపిఐ శత జయంతి ఉత్సవాలు విజయవంతం చేద్దాం

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, డిసెంబర్ 7 ప్రభాతవార్త

సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా కమ్యునిస్టు పార్టీ ఉద్యమంలో సమాజ మార్పునకు కృషి చేసిన యోధుల కుటుంబాలకు ఈ నెల 11వ తేదిన జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్‌లో జరిగే ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కల్లుమడి, తరిమెల గ్రామాలలో కమ్యునిస్టు యోధుల కుటుంబాలు అయిన కామ్రేడ్ గోవిందరెడ్డి భార్య పుల్లమ్మ, కామ్రేడ్ కృష్ణరెడ్డి కుమారుడు గోపినాథ్‌రెడ్డి కుటుంబాలను కలిసి లలిత కళాపరిషత్‌లో ఈ నెల 11న జరిగే కమ్యునిస్టు యోధుల కార్యక్రమానికి రావాలని కరపత్రాలను ఇచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. ఈ డిసెంబర్ 26వ తేదికి భారత కము న్యనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందన్నది దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావా లని, మిలిటెంట్ పోరాటం చేసింది ఏకైక పార్టీ భారత కమ్యునిస్టు పార్టీ అని నాటి నుంచి నేటి వరకు వెట్టి చాకిరి విముక్తి కొరకు కార్మికులు, కర్షకు లకు దోపిడి నుంచి విముక్తి చేయడానికి రాజీలేని పోరా టాలు భారత కమ్యునిస్టు పార్టీ చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, సహాయ కార్యదర్శిలు చేనేత మధు, చికెన్ బాషా, రైతు సంఘం నాయకులు చంద్రశేఖర్, రామసుబ్బారెడ్డి, మసూద్‌వలి, దొడ్డన్న, నల్లప్ప, సురేష్, ఆదెన్న తదితరులు హాజరయ్యారు.



కరపత్రాలతో ఆహ్వానిస్తున్న దృశ్యం